క్లుప్తంగా

గడువు పొడిగింపు

ఇచ్చోడ: సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు గడువును పొడిగించినట్లు ఇచ్చోడ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభుజ్యోతి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ.. 2023–24 సంవత్సరానికి డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తుల గడవును ఫిబ్రవరి 11 వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు, ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

గొర్రెల యూనిట్లు పంపిణీ చేయాలి

ఆదిలాబాద్‌రూరల్: యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, గొర్రెల యూనిట్ల కోసం డీడీలు కట్టినా లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలని యాదవ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రఘువీర్ యాదవ్, అసుర హోన్మండ్లు యాదవ్‌లు డిమాండ్ చేశారు. బుధవారం వారు మాట్లాడుతూ.. లబ్ధిదారులు గొర్రెల యూనిట్ల కోసం అప్పులు చేసి ప్రభుత్వానికి డీడీలు చెల్లించడం జరిగిందన్నారు. యూనిట్ల పంపిణీ చేస్తామని చెప్పినా ప్రభుత్వం ఏడాది నుంచి జాప్యం చేస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే పంపిణీ ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

కుక్కల స్వైర విహారం

బజార్‌హత్నూర్: మండలంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గత ఆరు రోజుల్లో 12 మందిని కరిచాయి. బాధితులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రితిక, అజయ్(కొత్తగూడ), కమల, శంకర్ (బజార్‌హత్నూర్) సంజయ్(బలన్‌పూర్), శివాజీ(భూతాయి), లక్ష్మీ (రాంపూర్), రవి, రాజేశ్వర్, నర్సయ్య (దేగామ) శివాని(మాన్కపూర్), ఫుల్‌చంద్ (జల్లుగూడ) చికిత్స పొందుతున్నారు. గ్రామ పంచాయతీల అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులపై సర్వే

ఇంద్రవెల్లి: ఐసీఎంఆర్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై బుధవారం సర్వే నిర్వహించారు. మండల కేంద్రంలోని భీంనగర్, ప్రబుద్ధనగర్, మిలింద్‌నగర్‌తో పాటు పలు గ్రామాల్లో పర్యటించి క్షయ వ్యాధిగ్రస్తుల వివరాలు సేకరించారు. నిక్షయ్ పోషణ యోజన (ఎన్‌పీవై) ఆధ్వర్యంలో క్షయ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న సహాయం, అందుతున్న తీరు, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సర్వేలో ఐసీఎంఆర్ ప్రతినిధులు మెర్క్యూరీ, కల్యాణి, విన్నేష్, వైద్య సిబ్బంది జాదవ్ శ్రీనివాస్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి

సిరికొండ: ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని సంత్ మహరాజ్ నారాయణ అన్నారు. మండలంలోని రాంపూర్‌లో వారం రోజుల నుంచి కొనసాగుతున్న సప్తాహ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. సన్మార్గంలో ప్రయాణిస్తేనే మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో ఆదిలాబాద్ మాజీ ఎంపీ రాథోడ్ బాపురావు పాల్గొన్నారు.

క్షీరాభిషేకం

నేరడిగొండ: రాష్ట్ర బడ్జెట్‌లో మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవ వేతనాన్ని పెంచున్నట్లు జీవో విడుదల చేయడం పట్ల మధ్యాహ్న భోజన కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయం వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. భోజన కార్మికులకు గౌరవ వేతనం రూ.వెయ్యి ఉండగా.. బడ్జెట్‌లో మరో రూ.2వేలు పెంచడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ చేయించుకోవాలి

ఆదిలాబాద్‌టౌన్: ప్రతిఒక్కరూ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని యూనైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ కేవీఆర్ క్రిష్ణ అన్నారు. జిల్లా కేంద్రంలోని డివిజన్ కార్యాలయంలో బుధవారం న్యాయవాదులు, సర్వేయర్లు, సిబ్బంది, ఏజెంట్లతో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఇన్సూరెన్స్ ఆవశ్యకత గురించి వివరించారు. కోర్టులో నిజమైన బాధితులకు నష్టపరిహారం అందించడం, క్లెయిమ్స్ సెటిల్‌మెంట్ చేయడంలో యూనైటెడ్ కంపెనీ సిద్ధంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఇన్సూరెన్స్ ప్రతినిధులు గణేష్, సతీష్‌కుమార్, శ్రీనివాస్, రమేష్, రవీందర్ రెడ్డి, న్యాయవాదులు మోహన్‌సింగ్, సుధాకర్ రెడ్డి, బిపిన్‌కుమార్, రమణ రెడ్డి, కేమ శ్రీకాంత్ పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించాలి

బేల: బేలలోని మార్కెట్ కూడలిలో మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాక్రే మురళీధర్ డిమాండ్ చేశారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో భగత్ రవీందర్, ఎంపీవో సుమీర్‌హైమద్‌లకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రయాణికులు, మహిళలు ఇబ్బంది పడుతున్నారన్నారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దత్తా నిక్కమ్, బర్కాడే రాము, జీవన్‌రెడ్డి, కోడే ప్రదీప్ పాల్గొన్నారు.

దొంగలు దొరికేనా?

- పది రోజులుగా గాలిస్తున్న పోలీసులు
- సాంగ్వి శివారులో లభించిన చోరీ చేసిన బైక్
- భయాందోళనలో ప్రజలు


దీపాయిగూడలో గస్తీ కాస్తున్న గ్రామస్తులు

జైనథ్: మండలంలోని దీపాయిగూడ గత నెల 24న జరిగిన దొంగతనంతో మండల వాసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. గ్రామానికి చెందిన సురేష్ రెడ్డి బీరువా పగలగొట్టి 12తులాల బంగారం, రూ.20వేల నగదును దొంగలించారు. పక్కనే ఉన్న లింగన్న అనే వ్యక్తి ఆవరణలోని బైక్‌ను దొంగతనం చేసినట్లు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలో ఆధారంగా నిందితులను పట్టుకునే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. రెండు బృందాలు మహారాష్ట్రకు వెళ్లి గాలిస్తున్నారు. సంఘటన స్థలంలో లభించిన ఫింగర్ ప్రింట్స్, సీసీటీవీ ఫుటేజీలను మహారాష్ట్ర పోలీసులకు అందించి, వాటిని క్షుణ్ణంగా విశ్లేషిస్తున్నట్లు పోలీసులు చెబుతున్నారు.

దొరికిన బైక్..

దీపాయిగూడ గ్రామానికి చెందిన లింగన్న ఇంటి నుంచి ఎత్తుకెళ్లిన బైక్ సాంగ్వి శివారులోని ఓ పత్తి చేన్లో మంగళవారం స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందించడంతో క్లూస్ టీంతో రంగంలోకి దిగి, బైక్‌పై ఉన్న వేలిముద్రలు సేకరించారు. వీటిని విశ్లేసిస్తే మరింత సమాచారం లభ్యమయ్యే అవకాశం ఉన్నట్లు వారు చెబుతున్నారు. అయితే బైక్‌లో పెట్రోల్ అయిపోవడంతో దొంగలు మధ్యలో వదిలేసి వెళ్లిపోయినట్లు పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు.


సాంగ్వి శివారులో లభించిన బైక్

భయం.. భయంగా గ్రామస్తులు..

దొంగల భయంతో మండలంలోని పలు గ్రామాల ప్రజలు భయం.. భయంగా గడుపుతున్నారు. యువకులు రాత్రి వేళల్లో గస్తీ కాస్తున్నారు. అర్ధరాత్రి తరువాతనే దొంగలు రెచ్చిపోయే అవకాశం ఉండటంతో నిద్రలు మారి, చలిలో వణుకుతూ కాపాల ఉంటున్నారు. దొంగలను వెంటనే పట్టుకొని, చట్ట ప్రకారం శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

దర్యాప్తు చేస్తున్నాం

దీపాయిగూడ జరిగిన దొంగతనం కేసును దర్యాప్తు చేస్తున్నాం. రెండు ప్రత్యేక బృందాలు వీరి కోసం గాలిస్తున్నాయి. మహారాష్ట్ర పోలీసులతో సమాచార మార్పిడి చేసుకుంటున్నాము. దొంగలు దొంగలించిన బైక్ లభించింది. వేలిముద్రలు సేకరించడం జరిగింది. త్వరలోనే నిందితులను పట్టుకుంటాం.

– కోల నరేష్, సీఐ, జైనథ్

‘సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం’

ఇంద్రవెల్లి: ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం విఫమైందని మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ అన్నారు. ప్రజాగోస.. బీజేపీ భరోసా యాత్రలో భాగంగా బుధవారం మండలంలోని దనోర(బి), సాలేగూడ, రాంపూర్ గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మారుమూల గ్రామాల్లో తాగేందుకు నీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నా.. పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. ఏ ఒక కుటుంబానికి సొంత ఇల్లు కల నెరవేరలేదన్నారు. కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు మరప రాజు, ఎంపీటీసీ మడావి భీంరావ్, మంజుష, ఆరెల్లి రాజలింగు, దిలిప్ మోరే, రాథోడ్ భీంరావ్, ముండే రాజేశ్వర్, మెస్రం జైరాం, కైలాస్‌రెడ్డి పాల్గొన్నారు.


జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

సిరికొండ: మండలంలోని రాంపూర్‌లో మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ ప్రజాగోస.. బీజేపీ భరోసా యాత్ర నిర్వహించారు. బుధవారం ఇంటింటికీ తిరుగుతూ.. కేంద్ర పథకాల గురించి వివరించారు. రానున్న ఎన్నికల్లో బీజేపీని ఆదరించాలన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు అమోల్, సూర్యవంశీ ప్రహ్లాద్, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల హక్కులు పరిరక్షించడమే లక్ష్యం

ఆదిలాబాద్‌రూరల్: జిల్లాలోని ఆదివాసీ ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనుల హక్కులను కాపాడడమే ఏజెన్సీ పరిరక్షణ కమిటీ ముఖ్య లక్ష్యమని ఏజెన్సీ పరిరక్షణ అడహక్ కమిటీ కన్వీనర్ కొడప సొనేరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసినా సమావేశంలో మాట్లాడారు. ఏజెన్సీలో 90 శాతం ఉద్యోగ అవకాశాలు గిరిజనులకే కల్పించాలన్నారు. పెసా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మద్యం టెండర్లు ఏజెన్సీ పరిరక్షణ కమిటీ సూచన మేరకే పని చేయాలన్నారు. సమావేశంలో కమిటీ గౌరవ అధ్యక్షుడు సలాం జంగు పటేల్, ఉపాధ్యక్షుడు సేడ్మకి ఆనంద్ రావ్, ప్రధాన కార్యదర్శి మర్సకొల కేశవ్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కొడప సొనేరావు

తల్లులకు అవగాహన కల్పించాలి

బేల: చిన్నారుల పెరుగుదల, అభివృద్ధిపై తల్లులకు అవగాహన కల్పించాలని ఐసీడీఎస్ బేల సూపర్‌వైజర్ సుజాత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీరామాలయం కమ్యూనిటీ హాల్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అభివృద్ధి అభ్యసన విధానంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణులను గుర్తించి అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే విధంగా చూడాలన్నారు. చిన్నారులకు 6నెలల వరకు తల్లిపాల అవశ్యకత, 6నెలల తర్వాత అనుబంధ అదనపు పోషకాహారం తప్పనిసరి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సిర్పన్న, సైద్‌పూర్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు అన్నపూర్ణ, సుజాత, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సూపర్‌వైజర్ సుజాత

సంక్షిప్త వార్తలు

పూలాజీబాబా ధ్యాన్ మందిర్ వార్షికోత్సవం

ఇంద్రవెల్లి: మండలంలోని హర్కపూర్ అంద్‌గూడలో పూలాజీబాబా ధ్యాన్ మందిర్ 16వ వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పులాజీబాబా చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. కార్యక్రమంలో అంద్ ఆదివాసీ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు కుడే కైలాస్, ఎంపీపీ పోటే శోభాబాయి, సాయినాథ్, బక్కన్న, దాకుడే ఆత్మరాం, శ్రీరాం పాల్గొన్నారు.

సన్మానం

ఆదిలాబాద్‌టౌన్: దేశ సేవ చేసే అవకాశం కలగడం విద్యార్థుల అదృష్టమని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జగ్‌రాం అన్నారు. అగ్నివీర్‌లో ఎంపికైన పలువురు విద్యార్థులను బుధవారం డిగ్రీ కళాశాలలో సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జాకీర్ హుస్సేన్, లెక్చరర్లు సంతోష్ కుమార్, రఘునాథ్, ప్రతాప్‌సింగ్, శ్రీనివాస్, అష్రఫ్ అలీ, జ్ఞానేశ్వర్, అనిత పాల్గొన్నారు.

తాంసి: జిల్లా కోర్టులో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా కప్పర్ల గ్రామానికి చెందిన న్యాయవాది అర్గుల అశోక్ ఇటీవల నియమితులయ్యారు. బుధవారం కప్పర్ల గ్రామంలోని అశోక్‌ను 1994 బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి రూ.5 వేలు పాఠశాల హెచ్‌ఎం కిష్టన్నకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సదానంద్, ఎంపీటీసీ సంతోష్, ఉప సర్పంచ్ రాజు, మార్కెట్ డైరెక్టర్ మహేందర్, అనుసూయ పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నికలు వాయిదా

ఎదులాపురం: విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నికలను వాయిదా వేస్తున్నట్లు కన్వీనర్లు పి.కిష్టయ్య, జి.నర్సిములు, కె.క్రిష్టస్వామి, ఎస్.సంతోష్ కుమార్‌లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

బోథ్: బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావును బోథ్, సొనాల సర్పంచ్‌లు సురేందర్, సదానందంలు బుధవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పంచాయతీల్లో నెలకొన్న సమస్యలపై చర్చించారు. గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. వారి వెంట నర్సింహదాస్, రమేష్ ఉన్నారు.

కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలి

నేరడిగొండ: అంగన్‌వాడీ కేంద్రంలో కిచెన్ గార్డెన్‌లు ఏర్పాటు చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల అన్నారు. బుధవారం మండలంలోని గుత్పాల, రోల్‌మామడ అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా రిజిస్టర్లు పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులకు కోడిగుడ్లు, బాలామృతం పంపిణీ చేశారు. కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

ఆదిలాబాద్‌టౌన్: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి క్షమాదేశ్‌పాండే అన్నారు. జిల్లా కేంద్రంలోని అర్బన్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వాటర్‌ప్లాంట్‌కు మరమ్మతులు చేయించాలన్నారు.

మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం

బోథ్: బోథ్ మార్కెట్ కమిటీ మొదటి పాలకవర్గ సమావేశాన్ని చైర్మన్ రుక్మణ్ సింగ్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. తమను పాలకవర్గ సభ్యుడిగా నియమించినందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు సౌకర్యాలు, అభివృద్ధి పనులపై చర్చించారు. వైస్ చైర్మన్ సంజీవ్ రెడ్డి, పీపీసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

13 నుంచి ఉచిత కంప్యూటర్ శిక్షణ

ఆదిలాబాద్: వనవాసి కల్యాణ్ పరిషత్ ఆదిలాబాద్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులను ఈనెల 13 నుంచి నిర్వహించనున్నట్లు సమితి పరిషత్ ఆదిలాబాద్ కార్యదర్శి జి.దేవేందర్, సహ సంఘటన కార్యదర్శి తొడసం అజయ్ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 95737 98228, 91822 76373 సంప్రదించాలన్నారు.

డ్రెయినేజీ పూడిక తొలగింపు

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణంలోని పంజాబ్‌చౌక్‌లో గల ప్రధాన డ్రెయినేజీ పూడికను బుధవారం బల్దియా సిబ్బంది తొలగించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తచెదారంతో నిండిపోయి మురుగునీరు బయటకు వెళ్లని పరిస్థితి నెలకొంది. దీనిపై స్థానికులు కమిషనర్ శైలజ దృష్టికి తీసుకువచ్చారు. సిబ్బంది జేసీబీ సాయంతో పూడకను తొలగించి ట్రాక్టర్ల ద్వారా డంపింగ్‌యార్డుకు తరలించారు.

ముందస్తు అరెస్టు

ఆదిలాబాద్‌టౌన్: అసెంబ్లీ ముట్టడి తరలివెళ్లేందుకు సిద్ధమైన యాదవ సంఘం నాయకులను బుధవారం ఉదయం టూటౌన్ పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. రెండో విడత గొర్రెల పంపిణీ చేపట్టాలని రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రఘువీర్ యాదవ్, హనుమాండ్లను అదుపులోకి తీసుకున్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రామన్న

కైలాస్‌నగర్: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్ చేరుతున్నారని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని 24, 21వ వార్డులకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు సత్యనారాయణ గౌడ్, వేముల శేఖర్‌లు బుధవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో గులాబీ కండువా కప్పి స్వాగతించారు. కార్యక్రమంలో నాయకులు నల్ల మహేందర్, శేఖర్, అల్లం మహేందర్, తాటి లక్ష్మణ్, కపిల్ పాల్గొన్నారు.

‘కంటివెలుగు’ వైద్య శిబిరం


తాంసి: భీంపూర్ మండలంలోని గోముత్రి గ్రామంలో కంటివెలుగు వైద్య శిబిరం నిర్వహించారు. శివాణి, అశ్విని కంటి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి కళ్లద్దాలు అందజేసి, ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణధికారి జ్ఞానేశ్వర్, సూపర్‌వైజర్ గంగాధర్, ఏఎన్‌ఎం సుజాత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

భగీరథ నీటి సరఫరా పరిశీలన


మాట్లాడుతున్న ఈఈ చంద్రమోహన్

ఇచ్చోడ: మండల కేంద్రంలో మిషన్ భగీరథ నీరు సరఫరా కావడం లేదని ఇచ్చోడ వార్డు సభ్యులు సిరిసిల్ల భూమ్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం మిషన్ భగీరథ్ ఈఈ చంద్రమోహన్, గ్రిడ్ ఈఈ గోపిచంద్‌తో పాటు ఎంపీపీ ప్రీతంరెడ్డి, సర్పంచ్ సునీత ఎస్సీకాలనీ, రెడ్డి కాలనీలో పర్యటించారు. నీటి సరఫరాలో అంతరాయం ఉందని వారు ఈఈకి తెలిపారు. వచ్చే వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడక ముందే పైపులైన్‌లకు మరమ్మతులు చేయాలని కోరారు. కార్యక్రమంలో డీఈ శ్రీనవాస్, ఏఈ జైపాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్.. అధ్వానంగా మరుగుదొడ్లు



బజార్‌హత్నూర్: మండల కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలోని మరుగుదొడ్లు అధ్వానంగా మారాయి. పాఠశాలలో 342 మంది విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు, స్నానపు గదులు లేవు. సంబంధిత అధికారులు స్పందించి ఐటీడీఏ నిధులతో మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మించాలని విద్యార్థులు కోరుతున్నారు.

– సంబంధిత అధికారి: దిలీప్‌కుమార్, డీడీ ఐటీడీఏ, ఫోన్: 89851 50449

కులాలకు అతీతంగా పని చేయాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్


సన్మానిస్తున్న పాయల్ శంకర్

ఆదిలాబాద్‌రూరల్: బీసీ సంక్షేమ సంఘం కులాలకు, రాజకీయాలకు అతీతంగా పని చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. ఇటీవల బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైనా చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్‌లను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలకుల నిర్లక్ష్యంతో బీసీ యువకులు ఉపాధిని కోల్పోతున్నారని విమర్శించారు. నిరుద్యోగ యువతకు ప్రభుత్వం ఇవ్వావాల్సిన సబ్సిడీ రుణాలు ఇవ్వకపోవడంతో యువత ఆందోళన చెందుతున్నారని తెలిపారు. చిక్కాల దత్తును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం బీసీల ఐకమత్యానికి నిదర్శమన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు లాలా మున్నా, దినేష్ మాటోలియా, జోగు రవి, రాజేష్, మహేందర్, కృష్ణ, శ్రీనివాస్, సురేందర్ పాల్గొన్నారు.

‘పేదలకు అండగా కాంగ్రెస్’

బజార్‌హత్నూర్: కాంగ్రెస్ పేదలకు అండగా ఉంటుందని బోథ్ నియోజకవర్గం ఇన్‌చార్జి వెన్నెల అశోక్ అన్నారు. బుధవారం మండలంలోని మోర్కండిలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్, బీజేపీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు చేసింది ఏమిలేదన్నారు. గ్రామాల్లో ఇందిరా ఆవాస్ యోజన పథకంలో భాగంగా నిర్మించిన ఇళ్లు తప్పా.. కొత్తగా ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మల్లేపూల నర్సయ్య, పాండురంగ్, మల్లేపూల సత్యనారాయణ, కానిందే లక్ష్మణ్, దినేష్, గోవర్ధన్. నాందేవ్, నందుకుమార్, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.


పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న అశోక్

మొక్కల పెంపకంపై దృష్టి సారించాలి

నార్నూర్: నర్సరీలోని హరితహారం మొక్కల పెంపకంపై దృష్టి సారించాలని ఎంపీడీవో రమేశ్ అన్నారు. బుధవారం మండలంలోని తాడిహత్నూర్, జామ్డా, సోనాపూర్, ఖైర్‌డట్వా, సుంగాపూర్, చోర్గావ్ గ్రామాల్లోని నర్సరీలను ఆయన పరిశీలించారు. నర్సరీల్లో మొక్కల సంరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై టీఏ, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు పెంచాలన్నారు. కార్యక్రమంలో టీఏ సాధిక్, తదితరులు పాల్గొన్నారు.

‘పల్లెప్రగతి’ పకడ్బందీగా చేపట్టాలి

- డీఎల్‌పీవో ధర్మరాణి


మాట్లాడుతున్న డీఎల్‌పీవో ధర్మరాణి

నేరడిగొండ: పల్లెప్రగతి కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలని డీఎల్‌పీవో ధర్మరాణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇంటి పన్ను వసూలు, నర్సరీ, సెగ్రిగ్రేషన్ షెడ్, రికార్డుల నిర్వహణపై చర్చించారు. ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఎంపీడీవో అబ్దుల్ సమద్, ఎంపీవో శోభన, ఏపీవో వసంత్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి పాటు పడాలి

గ్రామాభివృద్ధికి ప్రతిఒక్కరూ పాటుపడాలని డీఎల్‌పీవో ధర్మరాణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నేరడిగొండ తైబజార్ వేలం పాట రూ.3లక్షల 16వేలకు పోగా.. గతంలో రూ.1లక్ష 58 వేలు చెల్లించారు. మిగితా డబ్బులను చెల్లించాల్సి ఉండడంతో చాతళ్ల ధనుంజయ్ డీఎల్‌పీవోకు అందజేశారు. రానున్నది వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. మండల కేంద్రంలో ఇంటి పన్నుల వసూళ్ల కార్యక్రమంలో పాల్గొని పరిశీలించారు. అనంతరం కుంటాల(బి), కుంటాల(కె) గ్రామాల్లో పర్యటించారు. ఆమె వెంట ఎంపీవో శోభన, పంచాయతీ కార్యదర్శులు రాఘవ, నర్సయ్య, రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

నేరడిగొండ: మండలంలోని కిష్టాపూర్‌లో గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ గురుసాహెబ్ మందిర అభివృద్ధికి బుధవారం విరాళం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సొలంకి ప్రశాంత్, చొక్కపెల్లి రాములు, రాథోడ్ రాజశేఖర్, బక్రే శేఖర్, సాబ్లే సంతోష్, సోలంకి అజయ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సాకటి దశరథ్

శిశుమందిర్ సందర్శన

నేరడిగొండ: మండల కేంద్రంలోని శిశు మందిర్ పాఠశాలను గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.

పరామర్శ

బోథ్: మండలంలోని గురుదేవ్‌నగర్ గ్రామానికి చెందిన పురుషోత్తం మహరాజ్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. దీంతో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి సాకటి దశరథ్ బుధవారం పరామర్శించారు. ఆయన వెంట సుభాష్ సూర్య, లాడేవార్ తుకారాం, రామెల్లి భోజన్న, బోరె రవీందర్, కామాజీ రామ స్వామి, సంతోష్ ఉన్నారు.